


10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం 6 మార్చి 2025 పేజీలు 8

## గోదావరి జలాల్లో పాపం అంతా బీఆర్ఎస్‌దే

**హైదరాబాద్ పెన్ పవర్:** కృష్ణా, గోదావరి జలాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పొరపాటు రైతులకు శాపమైందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ఏపీకి ధారదత్తంగా నీటిని ప్రభుత్వం వదిలిపెట్టిందని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీల నీటిని గత ప్రభుత్వం రాసిచ్చింది.. కానీ మేం అధికారంలోకి వచ్చాక రూల్స్ మార్చాలని ఒత్తిడి తెచ్చామన్నారు. గోదావరి జలాల్లో పాపం అంతా బీఆర్ఎస్‌దేనని విమర్శించారు. హరీష్ రావు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఏపీ నీళ్లు తరలించుకుపోతుంటే కేసీఆర్, జగన్ కలిసి విందు చేసుకున్నారని మండిపడ్డారు.

-మిగతా 2లో

## టైమ్ పాటించాల్సిందే..

### డ్యూటీలకు గైర్హాజరైతే కఠిన చర్యలు తప్పవు

**హైదరాబాద్ పెన్ పవర్:** డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాల్సిందేనని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఆశ వర్కర్ల నుంచి మొదలు పెడితే, టీచింగ్ హాస్పిటల్స్‌లో ప్రిన్సిపల్స్ వరకూఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాల్సిందేనన్నారు. డ్యూటీలకు గైర్హాజరైతే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ మేరకు బుధవారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో డాక్టర్లు,

-2 లో



## రేవంత్ రెడ్డి ఏదైనా చేస్తే ఆయన మంత్రులే మరిచిపోతున్నారు



- షోకాజ్ నోటీసులకు, సస్పెన్షన్లకు భయపడేది లేదన్న తీన్మార్ మల్లన్న
- కాంగ్రెస్ నుండి బహిష్కరించినప్పటికీ బీసీ ఉద్యమం ఆగదని వ్యాఖ్య
- కులగణన పారదర్శకంగా చేస్తేనే ఆదర్శంగా ఉంటుందన్న మల్లన్న

## నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం

- పునర్విభజన వల్ల ఉత్తరాది రాష్ట్రాలే లాభపడతాయన్న వినోద్ కుమార్
- కుటుంబ నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వ్యాఖ్య
- ప్రస్తుత పద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి

**హైదరాబాద్ పెన్ పవర్:** లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ సీనియర్ నేత వినోద్ కుమార్ అన్నారు. పునర్విభజన వల్ల కేవలం ఉత్తరాది రాష్ట్రాలు లాభపడతాయని ఆయన అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఎంపీల స్థానాల విధానాన్నే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రమే లాభం జరుగుతుందన్నారు. కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల దక్షిణాది రాష్ట్రాలలో జనాభా సంఖ్య తక్కువగా ఉందని ఆయన అన్నారు. 1971 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని లోక్ సభ స్థానాలను నిర్ణయించారని, ఇదే పద్ధతిని కొనసాగించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా తప్పుబట్టారని ప్రస్తావించారు.



## కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది, రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఘన విజయం సాధించారు. లాస్ట్ మినిట్ వరకు నరాలు తెగే ఉత్కంఠ నడుమ జరిగిన కౌంటింగ్‌లో రెండో ప్రాధాన్యత ఓట్లతో అంజిరెడ్డి గెలుపు కైవసం చేసుకున్నారు. బీజేపీ అభ్యర్థి విజయం సాధించడంతో కరీంనగర్లోని

-2 లో



## సీతారామ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనం

**హైదరాబాద్ పెన్ పవర్:** సీతారామ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాదాభివందనాలు తెలిపారు. బుధవారం (మార్చి 5) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వినోబానగర్ వద్ద రాజీవ్ సాగర్ లింకు కెనాల్‌కు నీటిని విడుదల చేసి

-2 లో



## మంత్రి కొండా సురేఖపై సోనియా గాంధీ ప్రశంసలు.. కారణమిదే!

- 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక సురేఖ ప్రత్యేక చొరవతో కాళేశ్వరం ఆలయంలో మహా కుంభాభిషేకం
- మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ
- తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు ధన్యవాదాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రశంసించారు. దక్షిణ కాశీగా పేరొందిన తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఆలయంలో 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక చొరవతో సురేఖ మహా కుంభాభిషేకం నిర్వహించడమే ఇందుకు కారణం. కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ రాశారు. ఈ సందర్భంగా తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు కొండా సురేఖకు లేఖ ద్వారా సోనియా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి స్థల విశిష్టతను, ప్రాశస్త్యాన్ని తెలియజేసినందుకు మంత్రిని అభినందించారు. కాగా, 1982లో తొలిసారి కాళేశ్వర, ముక్తీశ్వర ఆలయ జీర్ణోద్ధరణ జరిగిన సమయంలో ఇక్కడ మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ 42 ఏళ్ల తర్వాత ఫిబ్రవరి 7 నుంచి 10వ తేదీ వరకు మహా కుంభాభిషేకం వేడుకలను నిర్వహించారు.

## మూడు కేటగిరీలుగా పార్టీ నేతలు



**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీలో ఎలాంటి విభేదాలు లేకుండా చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. పార్టీలో కొత్త, పాత నేతల మధ్య సఖ్యత ను పెంచేందుకు కేటగిరీ విధానాన్ని తీసుకొచ్చారు. పార్టీలో పదవుల భర్తీ ప్రక్రియపై ఫోకస్ పెట్టిన మీనాక్షి నటరాజన్.. పార్టీలో నేతలను మూడ కేటగిరీలుగా విభజించారు. మొదటి నుంచి కాంగ్రెస్ లోనే ఉన్నవాళ్లను ఒక గ్రూపుగా.. ఎన్నికల ముందు వేరే పార్టీనుంచి వచ్చిన వాళ్లను మరో గ్రూప్ గా, పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీలోకి వచ్చినవాళ్ళను ఇంకో గ్రూపుగా మొత్తం మూడు గ్రూపులుగా విభజించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో కేటగిరీల వారీగా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ తెలిపారు.

# టైమ్ పాటించాల్సిందే..

- మొదటి పేజి తరువాయి

వైద్య సిబ్బంది సమయపాలన, హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్ నిర్వాహణ, అవయవదానం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.
జూబ్లీహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో జరిగిన ఈ సమీక్షలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్వీ కర్ణన్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, జీవన్‌దాన్ ట్రస్ట్ ఇంచార్జ్, డాక్టర్ భూషణ్ రాజు, గాంధీ హాస్పిటల్ ప్రిన్సిపల్ ఇందిరా, సూపరింటెండెంట్ రాజకుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖాన్లపై నమ్మకాన్ని పెంచేలా డాక్టర్లు, సిబ్బంది పనిచేయాలన్నారు. గాంధీ హాస్పిటల్‌లో ముందస్తు సమాచారం లేకుండా డాక్టర్లు డ్యూటీలకు గైర్హాజరు అవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.
డాక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలని, వారిని చూసి వైద్య సిబ్బంది కూడా బాధ్యతగా ఉంటారన్నారు. అన్ని మెడికల్ కాలేజీలు, హాస్పిటళ్లలో అటెండెన్స్ మానిటరింగ్‌పై మరింత శ్రద్ధ పెట్టాలని డీఎంఈ నరేంద్ర కుమార్‌ను మంత్రి ఆదేశించారు. అటెండెన్స్ మానిటరింగ్ కోసం ప్రతి కాలేజీలో ఓ సీనియర్ ప్రొఫెసర్‌ను నోడల్ ఆఫీసర్‌గా నియమించాలని సూచించారు. హాస్పిటళ్లలో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయన్నారు. 2022, 2023, 2024లో మూడు దశల్లో ఏర్పాటైన 25 మెడికల్ కాలేజీలు, వాటి అనుబంధ టీచింగ్ హాస్పిటళ్ల నిర్మాణ పనుల పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. వర్షాకాలంలోగా వీలైనంత వేగంగా ముఖ్యమైన పనులన్నీ పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు.
హాస్పిటళ్లలో డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్ పనితీరుపై సమావేశంలో చర్చించారు. నిపుణులైన బయోమెడికల్ ఇంజనీర్ల కొరత ఉన్నదని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. బయోమెడికల్ ఇంజనీర్లు, టెక్నీషియన్ల నియమాకానికి చర్యలు తీసుకోవావాలని, వారికి ట్రైనింగ్ ఇప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. ట్రైనింగ్ బాధ్యతలను నిమ్స్‌లో ఉన్న బయోమెడికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించాలని ఆదేశించారు. జీవన్‌దాన్ పనితీరుపై మంత్రి సమీక్షించారు. ప్రభుత్వ దవాఖాన్లలో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ల సంఖ్య పెంచాలని, ఆరోగ్యశ్రీ కింద వీలైనంత ఎక్కువ మంది పేషెంట్లకు అవయవ మార్పిడి చికిత్స చేయాలని మంత్రి సూచించారు. గాంధీలో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్ పనులను త్వరగా పూర్తిచేయాలని, మెడికల్ కార్పొరేషన్ ఎండీ హేమంత్‌ను మంత్రి ఆదేశించారు

## రేవంత్ రెడ్డి ఏదైనా చేస్తే ఆయన మంత్రులే మరిచిపోతున్నారు

**హైదరాబాద్ పెన్ పవర్:**మనం ఏదైనా పని చేస్తే తరతరాలుగా గుర్తుంచుకోవాలని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైనా చేస్తే ఆయన మంత్రివర్గంలోని మంత్రులే మరిచిపోతున్నారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. పార్టీ నుండి తనను బహిష్కరించడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ, షోకాజ్ నోటీసులకు, సస్పెన్షన్లకు భయపడేది లేదని అన్నారు. వారి పిల్ల గాండ్రింపులకు భయపడేవ్యక్తిని కాదని అన్నారు. తనను కాంగ్రెస్ నుండి బహిష్కరించినప్పటికీ బీసీ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. కులగణన దేశానికి ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు. కులగణన ద్వారా రాహుల్ గాంధీ తలెత్తుకొని తిరగాలని తాను ఐ ఆశించానని, కానీ అలా జరగలేదని విమర్శించారు. నూటికి నూరు శాతం పారదర్శకంగా చేస్తేనే ఆదర్శంగా ఉంటుందని పేర్కొన్నారు. కులగణన ద్వారా అగ్రవర్ణాలను ఎక్కువగా చూపించి, బీసీ వర్గాలను అణిచిపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

## సీతారామ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనం

- మొదటి పేజి తరువాయి

మంత్రి తుమ్మల గోదావరి నీళ్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందుగా ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టు జూలూరుపాడు నుంచి టెన్నెల్ ద్వారా గోదావరి జలాలను తరలింపు కోసం డిజైన్ చేశారు. కానీ ఖమ్మం జిల్లాలోని ఎన్ఎస్‌పీ కెనాల్‌తో సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా గోదావరి జలాలను జూలూరుపాడు మండలం వినోభనగర్ వద్ద రాజీవ్ లింక్ కెనాల్‌తో వైరా, సత్తుపల్లి ప్రాంతానికి సాగునీరు అందిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు లింక్ కెనాల్ ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాలో ఎక్కువ భూములకు గోదావరి జలాలు అందించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. గతంలో ప్రాజెక్టుల నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతుల కాళ్లకు మొక్కాను.. ఇప్పుడు ఈ సీతారామ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనాలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులకు సన్మానం చేయాలని అధికారులను ఆదేశించారు మంత్రి తుమ్మల. అలాగే.. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించిన ఇద్దరు కలెక్టర్లకు, ఇరిగేషన్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక రహదారులను పూర్తి చేస్తామన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్

- మొదటి పేజి తరువాయి

అంబేద్కర్ విగ్రహం వద్ద కాషాయ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ విజయోత్స వేడుకల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటూ బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ భారీ విజయాలు సాధిస్తోందని బండి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉద్యోగాల భర్తీ విషయంలోనూ కాంగ్రెస్ మాట తప్పిందని.. రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలను హస్తం పార్టీ విస్మరించిందని ఫైర్ అయ్యారు. బీజేపీ విజయానికి కృషి అందరికి ఈ సందర్భంగా బండి సంజయ్ ధన్యవాదాలు తెలిపారు. ఇక, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష నేతలు ఎన్నిల్లో ఓడిన ప్రతిసారి ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్నారు. మరీ బ్యాలెట్ పద్దతిలో జరిగిన ఎన్నికల్లోనూ బీజేపీ విజయం సాధించింది.. ఇప్పుడేమంటారు..? అని ప్రశ్నించారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ చేతులు కలిపి ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీని ఓడించాలని కుట్ర చేశాయని.. గ్రాడ్యుయేట్లు రెండు పార్టీల కుట్రలను భగ్నం చేశారని అన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని.. పొరుగు రాష్ట్రం ఏపీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చింది. ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అదే మాదిరిగా తెలంగాణలో కూడా బీజేపీని గెలిపిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

## పుష్ప స్టైల్లో హైదరాబాద్‌లో స్మగ్లింగ్.. కోటి రూపాయల విలువైన గంజాయి సీజ్




**హైదరాబాద్ పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. సుమారు కోటి రూపాయల విలువ చేసే 200 కిలోల ఎండు గంజాయిని ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆంధ్ర, ఒడిశా సరిహద్దు నుంచి తెలంగాణ మీదుగా మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో వెంటనే అప్రమత్తమైన సంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలోనే తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో తనిఖీలు చేస్తుండగా సెప్టిక్ ట్యాంకర్‌లో తరలిస్తున్న 200 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఆంధ్ర, ఒడిశా సరిహద్దు నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను మరి కాసేపట్లో అధికారులు మీడియాకు వెల్లడించనున్నారు. కాగా, రాష్ట్రంలో మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా మార్చేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై కొరడా ఝులిపిస్తున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేపడుతూ డ్రగ్ స్మగ్లర్ల భరతం పడుతున్నారు.

## మలక్‌పేట శిరీష హత్య కేసు వివరాలను మీడియాకు వెల్లడించిన పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని మలక్‌పేటలో వివాహిత శిరీష హత్య కేసు వివరాలను పోలీసులు మీడియాకు వెల్లడించారు. శిరీష హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఏసీపీ శ్యాంసుందర్ తెలిపారు. ఈ కేసులో శిరీష భర్త వినయ్ కుమార్, అతని సోదరి సరిత, మరో యువకుడిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

మార్చి 1వ తేదీ రాత్రి వినయ్ సోదరి సరిత, శిరీష మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగిందని ఏసీపీ తెలిపారు. శిరీష నర్సుగా పని చేస్తోందని, పలుచోట్ల ఉద్యోగాలు మానేసిందని తెలిపారు. తరుచూ ఉద్యోగాలు మానివేస్తున్నందుకు సరిత నిలదీసింది. "నీ చరిత్ర మొత్తం నాకు తెలుసు. నీ సంగతి తేలుస్తా" అంటూ శిరీష కూడా ఎదురు దాడికి దిగిందని, దీంతో పరస్పరం ఘర్షణ దిగినట్లు తెలిపారు. ఘర్షణ తర్వాత కాసేపటికి, శిరీష తనకు నిద్రపట్టడం లేదంటూ సరిత వద్ద ఉంటే మత్తు ఇంజెక్షన్ అడిగి తీసుకుందని, శిరీష మీద కోపంతో డోసు ఎక్కువగా ఉన్న ఇంజెక్షన్ ఇచ్చిందని ఏసీపీ తెలిపారు. శిరీష మత్తులోకి జారుకున్న తర్వాత దిండుతో ఊపిరాడకుండా చేసి సరిత చంపేసినట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని సరిత తన భర్తకు, సోదరుడికి చెప్పిందని మీడియాకు తెలిపారు. వారు అంబులెన్సును పిలిపించి సహజ మరణంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. తన గురించి తన భర్తకు శిరీష చెడుగా చెబుతుందనే భయంతో హతమార్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని ఏసీపీ తెలిపారు.

# ఏకగ్రీవమా..ఎన్నికలా?




**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ 65, సీపీఐ01, ఎంఐఎం07,బీజేపీ 08, బీఆర్ఎస్(38%-10)=% 28 ఇది తెలంణాలో ఎమ్మెల్యేల సంఖ్య. పార్టీ మారిన ఎమ్మెల్యేలు 10 మంది..దీంతో బీఆర్ఎస్ కు నికరంగా ఉన్నది 28 మంది శాసన సభ్యులే. ఎమ్మెల్యే కోటాలోని ఐదు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నిక ఏకగ్రీవమవుతుందా..? లేదా ఎన్నికలు జరుగుతాయా.? అన్నది హాట్ టాపిక్ గా మారింది. పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ అంశం ఆసక్తికరంగా మారింది. రాష్ట్రంలోని ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఈసీ ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో కాంగ్రెస్ మూడు స్థానాలను సునాయసంగా గెలుచుకుంటుంది. మరో స్థానం విషయంలో పేచీ ఏర్పడింది. ఈ స్థానాన్ని అటు ఎంఐఎం, ఇటు సీపీఐ ఆశిస్తున్నాయి. కాంగ్రెస్ కు ఉన్న బలానికి వీళ్ల సీట్లు తోడైనా.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల ఓట్లు తప్పనిసరి కానున్నాయి. అయితే ఆ ఒక్క సీటు ఎన్నిక అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇప్పటిలెక్క ప్రకారం ఒక ఎమ్మెల్సీ సీటుకు 20 మంది ఎంఎల్ఏలు ఓట్లేయాలి. అసెంబ్లీ లెక్కల ప్రకారం కాంగ్రెస్‌సీపీఐ కలిసి 66 మంది ఎంఎల్ఏలున్నారు. బీఆర్ఎస్ కు 38 మంది ఎంఎల్ఏలున్నారు. బీజేపీకి 8, ఎంఐఎంకి ఏడుగురు ఎమ్మెల్యేల బలముంది. కాంగ్రెస్ కు ఉన్న 65 మంది ఎంఎల్ఏల బలం ఆధారంగా మూడు పదవులు పక్కాగా వస్తాయి.

బీఆర్ఎస్ కు ఉన్న 38 మంది ఎంఎల్ఏల ప్రకారం ఒక్కసీటు ఖాయం. బీఆర్ఎస్ 20 మంది ఎంఎల్ఏల ఓట్లు పోను ఇంకా 18 మంది ఎంఎల్ఏల ఓట్లు అదనంగా ఉంటాయి. బీఆర్ఎస్ రెండు సీట్లు గెలవాలంటే మరో ఇద్దరు ఎమ్మెల్యేల బలం అవసరం. కాంగ్రెస్ లో 60 మంది ఎంఎల్ఏలు ఓట్లు వేయగా ఇంకా ఐదుఓట్లు మిగులుంటాయి. సీపీఐ ఒక్క ఓటును కూడా కలిపితే మిగులు ఓట్లు 6 అవుతాయి. ఇక ఎంఐఎం ఏడుగురు ఎంఎల్ఏల ఓట్లను కూడా కలుపుకుంటే 13 ఓట్లవుతాయి.

అయినా ఏడుగురు ఎమ్మెల్యేల బలం తక్కువగా ఉంటుంది. ఈ లెక్కన కాంగ్రెస్ నాలుగో సీటు గెలవాలంటే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల ఓట్లు తప్పక అవసరం అవుతాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మొత్తం బలం 38 మంది అయితే.. రెండో స్థానం కోసం ఇద్దరు అభ్యర్థులను బరిలోకి దింపితే ఎన్నిక అనివార్యం అవుతుంది. కాంగ్రెస్ కు నాలుగు సీట్లు ఎందుకు ఇవ్వాలని బీఆర్ఎస్ అనుకుంటే పరిస్థితి ఎన్నికల దాకా వెళ్తుంది.

**ఆ పది మంది ఓట్లే కీలకం**

బీఆర్ఎస్ ఇద్దరితో నామినేషన్లు వేయించిన తర్వాత ఎన్నిక అనివార్యమైతే అప్పుడు 38 మంది ఎంఎల్ఏలకు విప్ జారీచేస్తుంది. విప్ జారీ చేస్తే పార్టీ తరపున పోటీచేస్తున్న ఇద్దరు అభ్యర్థులకు కచ్చితంగా పార్టీ ఎమ్మెల్యేలందరూ ఓట్లు వేయాల్సిందే. ఒకవేళ ఎవరైనా విప్ ను ధిక్కరించి క్రాస్ ఓటింగ్ చేస్తే అప్పుడు ఆ ఎంఎల్ఏపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు బీఆర్ఎస్ పార్టీ లేఖ రాస్తుంది. స్పీకర్ స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేయాలని బీఆర్ఎస్ వేసిన పిటిషన్లు సుప్రీం కోర్టు విచారణలో ఉన్నాయి. ఈ తరుణంలో విప్ ధిక్కారం అంశం బీఆర్ఎస్ కు ప్రధాన అస్త్రంగా మారనుంది.

# అంతా అబద్ధం.. కాళేశ్వరం ఆపాలని చంద్రబాబు లేఖ రాశారు: హరీష్ రావు





**హైదరాబాద్ పెన్ పవర్:** సిద్దిపేట: ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు తనకు రెండు కళ్ల లాంటివని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్దిపేటలో బుధవారం (మార్చి 5) ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ గురించి, కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకోలేదని చంద్రబాబు అన్న మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందని.. నిబంధనలకు విరుద్ధంగా ఏపీ 657 టీఎంసీల నీరు వాడుకుంటోందని తెలిపారు. సీఎం రేవంత్ కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించి మాట్లాడలేడు.. అలాగే చంద్రబాబును ఎదిరించే దమ్ము ఆయనకు లేదు.. ఎందుకు అంటే బాబు రేవంత్ గురువు కాబట్టి అని హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీ, చంద్రబాబు కలిసి తెలంగాణను దెబ్బ కొట్టారని.. ఇద్దరు కలిసి రాష్ట్రంలో పంటలకు, తాగునీటి కొరత తెచ్చారని ఫైర్ అయ్యారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ ను ఎప్పుడు ఆపడానికి ప్రయత్నాలు చేయలేదని చంద్రబాబు చెప్పడం ఎంత వరకు సమంజసం..? కాళేశ్వరం ప్రాజెక్ట్ కు ఇచ్చిన అనుమతులను నిలిపివేయాలని ఉత్తరం రాయలేదా..? అలాగే.. పాలమూరు, డిండి, కల్వకుర్తి ప్రాజెక్ట్ లకు అనుమతులు నిలిపివేయాలని గతంలో చంద్రబాబు కేంద్రాన్ని కోరలేదా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు హరీష్ రావు.

ఇప్పుడు ఏమి తెలియనట్లు తెలంగాణ ప్రాజెక్టులను నేను ఎప్పుడూ వ్యతిరేకించలేదని చెప్తున్నారని చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాగ్ధా, సీతమ్మ, కాళేశ్వరం మూడో టీఎంసీకి అనుమతి ఇవ్వడం మీకు ఎలాంటి అభ్యంతరం లేదని కేంద్రానికి ఉత్తరం రాయండి.. అప్పుడు మీరన్నట్లుగా మీకు రెండు రాష్ట్రాలు సమానమని నమ్ముతామని అన్నారు.

సమన్యాయం అని చెప్పుకుంటున్న చంద్రబాబు.. మొన్న కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చెయ్యి చూపిన కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదని ప్రశ్నించారు. ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ను తుక్కు కింద అమ్ముతుంటే ఎందుకు కేంద్రాన్ని ఆపమని అడగడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎలాగో చేత కాదు.. రెండు రాష్ట్రాలు రెండు కళ్లతో సమానమన్న మీరైన తెలంగాణ జరుగుతోన్న అన్యాయంపై కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.

# భారత దేశ మహిళలు.. వారి 10 చట్టపరమైన హక్కులు

హైదరాబాద్ పెన్ పవర్:గత కొన్నియేండ్లుగా మనదేశంలో మహిళల హక్కులు బాగా అభివృద్ధి చెందాయి. స్త్రీల గౌరవం, భద్రత, అవకాశాలను కాపాడే చట్టాలు వచ్చాయి. సమాన వేతనం, ప్రసూతి ప్రయోజనాల హక్కు నుంచి గృహహింస నుంచి రక్షణ వరకు భారతీయ చట్టాలు వివిధ రంగాలలో మహిళలకు సాధికారత కల్పించాయి. భారతదేశంలో మహిళల గౌరవం, స్వేచ్ఛ, సమానత్వాన్ని కాపాడుకోవడానికి రూపొందించబడిన అనేక చట్టపరమైన హక్కులతో సాధికారత పొందుతున్నారు. లింగ సమానత్వం ఇంకా పురోగతిలో ఉన్నప్పటికీ ఈ హక్కులను తెలుసుకోవడం వ్యక్తిగత, వృత్తిపరమైన ,సామాజిక సవాళ్లను ఎదుర్కోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతి స్త్రీ తెలుసుకోవలసిన పది కీలకమైన చట్టాలను గురించి చూద్దాం..





**గృహ హింస నిరోధక చట్టం 2005 ..**

జీవిత భాగస్వామి, అత్తమామలు లేదా కుటుంబ సభ్యుల నుంచి శారీరక, మానసిక, లైంగిక లేదా ఆర్థిక వేధింపులను ఎదుర్కొంటున్న మహిళలు ఈ చట్టం కింద రక్షణ పొందవచ్చు. ఇది భర్త లేదా అత్తమామల యాజమాన్యంలో ఉన్నప్పటికీ ఉమ్మడి ఇంట్లో నివసించే హక్కును మంజూరు చేస్తుంది. జీవన భృతి, కస్టడీ ఉత్తర్వులు,చట్టపరమైన రక్షణను అందిస్తుంది.

**సమాన వేతన హక్కు (సమాన వేతన చట్టం, 1976)..**

ఏ యజమాని కూడా వేతనాలు లేదా నియామకాలలో లింగం వివక్ష చూపకూడదు. స్త్రీలు పురుష సహచరులతో సమానమైన పనికి సమాన వేతనం పొందాలి. వేతన వివక్షను ఎదుర్కొంటుంటే మీరు లేబర్ కోర్టును సంప్రదించవచ్చు లేదా సంస్థHR విభాగంలో ఫిర్యాదు చేయవచ్చు.

**ఆఫీసుల్లో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా హక్కు (POSH చట్టం, 2013)..**

ఆఫీసుల్లో లైంగిక వేధింపులు తీవ్రమైన నేరం. లైంగిక వేధింపుల ఫిర్యాదుల కోసం ప్రతి సంస్థ అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ICC)ని ఏర్పాటు చేయాలని ఈ చట్టం నిర్దేశిస్తుంది. మహిళా ఉద్యోగులు నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చు.

**ప్రసూతి సెలవు హక్కు..**

ప్రసూతి ప్రయోజన చట్టం,1961 ను- 2017 సవరించారు. దీని ప్రకారం ప్రభుత్వ ,ప్రైవేట్ రంగాలలో పనిచేసే మహిళలు మొదటి ఇద్దరు పిల్లలకు 26 వారాల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, తరువాతి పిల్లలకు 12 వారాలకు సెలవులు పొందవచ్చు. ఈ చట్టం నర్సింగ్ తల్లులకు క్రెచ్‌లు, సౌకర్యవంతమైన పని గంటల కోసం నిబంధనలను కూడా తప్పనిసరి చేస్తుంది.

**గర్భస్రావం హక్కు..**

మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్, 1971 లో ఈహక్కును కల్పించారు. - 2021లో సవరించబడింది.దీని ప్రకారం చట్టపరమైన వైద్య పర్యవేక్షణలో 24 వారాల వరకు అవాంఛిత గర్భధారణను తొలగించే హక్కు స్త్రీకి ఉంది. అత్యాచారం, అశ్లీల లైంగిక సంబంధం లేదా పిండం అసాధారణతల కేసులలో వైద్య బోర్డు ఆమోదంతో ఈ కాలానికి మించి కూడా గర్భస్రావాలు అనుమతించబడతాయి.

**వరకట్న వ్యతిరేక హక్కు**

కట్న నిషేధ చట్టం, 1961 చట్ట ప్రకారం వివాహానికి ముందు, వివాహం సమయంలో లేదా తర్వాత వరకట్నం డిమాండ్ చేయడం, ఇవ్వడం లేదా తీసుకోవడం చట్టవిరుద్ధం. వరకట్న వేధింపులను ఎదుర్కొంటున్న మహిళలు ఐపీసీ సెక్షన్ 498%ూా% కింద కేసు నమోదు చేయవచ్చు. ఇది నేరస్థులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వీలు కల్పిస్తుంది.

**పూర్వీకుల ఆస్తి హక్కు**

హిందూ వారసత్వ చట్టం,1956 ద్వారా ఈ హక్కును కల్పించారు. -2005లో సవరించబడింది. కుమార్తెలకు వారి పూర్వీకుల ఆస్తిలో కొడుకులతో సమాన హక్కులు ఉన్నాయి. తండ్రి వీలునామా లేకుండా మరణించినప్పటికీ కుమార్తెకు ఆమె సోదరులతో సమాన వాటా ఉంటుంది. ఇది వివాహిత కుమార్తెలకు కూడా వర్తిస్తుంది. వారి ఆర్థిక భద్రతను నిర్ధారిస్తుంది.

**గౌరవం, గోప్యతతో జీవించే హక్కు..**

గోప్యత హక్కు ఆర్టికల్ 21 ద్వారా ఈ హక్కు కల్పించారు. వైద్య పరమైన కాంప్లికెంట్స్, లైంగిక స్వయం ప్రతిపత్తి లేదా వ్యక్తిగత సమాచారం విషయంలో స్త్రీకి గోప్యతపై సంపూర్ణ హక్కు ఉంది. ప్రభుత్వం లేదా కుటుంబ సభ్యులతో సహా ఎవరూ ఆమె ఇష్టానికి విరుద్ధంగా వ్యక్తిగత వివరాలను వెల్లడించకూడదు.. అది చట్ట రీత్యా నేరం.

**ఉచిత న్యాయ సహాయం హక్కు**

చట్టపరమైన సేవల అధికారుల చట్టం, 1987 ద్వారా ఈ హక్కు లభించింది. ముఖ్యంగా బలహీన వర్గాల మహిళలు గృహ హింస, విడాకులు, పిల్లల కస్టడీ లేదా ఆస్తి వివాదాలకు సంబంధించిన విషయాలకు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు. ప్రతి జిల్లాలో లా హెల్పింగ్ సెల్ ఉంటుంది. ఇక్కడ మహిళలు కోర్టులో ఉచిత సంప్రదింపులు, ప్రాతినిధ్యం పొందవచ్చు.

**వేధింపులు, సైబర్ వేధింపులకు వ్యతిరేకంగా హక్కు:**

ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో అయినా, వెంటపడి వేధించడం అయినా శిక్షార్హమైన నేరం. కాల్స్, మేసేజ్ లు, బెదిరింపులు, కదలికలను ట్రాక్ చేయడం వంటి చర్యలకు జైలు శిక్షతో సహా కఠినమైన చట్టపరమైన శిక్షలు ఉంటాయి. మహిళలు సైబర్ క్రైమ్ సెల్‌లు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు చేయవచ్చు.

# రాష్ట్ర ప్రజలకు 'కూల్' న్యూస్.. రానున్న రెండు రోజులు తగ్గనున్న ఎండలు

హైదరాబాద్ పెన్ పవర్:ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. సమ్మర్ స్టార్టింగ్‌లోనే ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదు అవుతున్నాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. వేసవి ఆరంభంలోనే 45 నుంచి 50 డిగ్రీల టెంపరేచర్ నమోదు అవుతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భానుడు భగభగ మండిపోవడంతో ప్రజలు వేడికి అల్లాడిపోతున్నారు. భానుడి ప్రతాపానికి అతలాకుతలం అవుతోన్న ప్రజలకు వాతావరణ నిపుణులు చల్లటి కబురు చెప్పారు. రాబోయే 48 గంటలు తెలంగాణలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో టెంపరేచర్ తక్కువ స్థాయిలో నమోదు అవుతుందన్నారు. తద్వారా రాత్రి ఉక్కపోత నుంచి ప్రజలు కాస్తా ఉపశమనం పొందుతారు. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాల్లో 2025, మార్చి 5వ తేదీ రాత్రి నుంచి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతాయని వెల్లడించారు. ఉదయం, రాత్రి వేళల్లో వాతావరణం చల్లగా ఉంటుందని అంచనా వేశారు.

భానుడి భగభగలతో ఉడికిపోతున్న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వాసులకు కూడా కూల్ న్యూస్ చెప్పారు వెదర్ ఎక్స్ పర్ట్స్. బుధవారం (మార్చి 5) రాత్రి నుంచి హైదరాబాద్‌లో కూడా ఉష్ణోగ్రతలు బాగా తగ్గుతాయని.. అయితే, అర్బన్ హీట్ ఐలాండ్ ప్రభావం కారణంగా కోర్ సిటీలో చాలా వరకు చల్లగా ఉండకపోవచ్చు అంచనా వేశారు. కానీ ఉదయం పూట





ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు.

తెల్లవారుజామున నగర శివార్లలో చాలా చల్లగా ఉంటుందని పేర్కొన్నారు. అయితే.. ఉష్ణోగ్రతలు అకస్మాత్తుగా తగ్గడానికి కారణం ఉత్తర భారతదేశం నుండి ఆకస్మికంగా వీచే చలి గాలులని తెలిపారు వాతావరణ నిపుణులు. మార్చి 6, 7 తేదీల్లో ఉదయం ఉష్ణోగ్రతలు 10 నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంటాయని.. అదే మధ్యాహ్నం 35-36 డిగ్రీల సెల్సియస్ల ఉష్ణోగ్రత ఉంటుందని తెలిపారు. మార్చి 9 తర్వాత మళ్లీ ఎండలు దంచికొట్టే అవకాశం ఉందని అంచనా వేశారు.

# హెూలీ ఫెస్టివల్ 14న లేక 15వ తేదీనా.. పండుగ ఎప్పుడు జరుపుకోవాలి.. వివాదం ఎందుకు..?



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ వ్యాప్తంగా రంగుల పండుగ జనాలు రడీ అవుతున్నారు. రంగుల పండుగ అంటే అదేనండి హెూలీ. ఈ ఏడాది ( 2025) హెూలీ పండుగ విషయంలో కొంత సందిగ్ధత నెలకొంది. హెూలీ పండుగ మార్చి 14 వ తేది జరుపుకోవాలా.. మార్చి 15 వ తేది జరుపుకోవాలా. అసలు హెూలీ పండుగ ఎప్పుడు వచ్చింది... పండుగ చారిత్రక నేపథ్యం ఏమిటి.. ఈపండుగను ఎన్ని రోజులు జరుపుకుంటారు. హెూలీ పండుగ ఆచారాల గురించి తెలుసుకుందాం.. . .

హెూలీ అంటే రంగుల పండుగ. ప్రతీ సంవత్సరం ప్రజలు ఎంతో సరదాగా, సంతోషంగా హెూలీ పండుగను జరుపుకుంటారు. ఫాల్గుణ మాసం పౌర్ణమి నాడు హెూలీ పండుగను జరుపుకుంటారు. పౌర్ణమి రాత్రి హెూలికా దహనం జరుపుతారు. హెూలీ రోజు సరదాగా రంగుల చల్లుకుంటూ ఆనందంగా సంబరాలు చేసుకుంటారు.

హెూలీకా దహన సమయం

పంచాగం ప్రకారం ఈ సంవత్సరం ( 2025) ఫాల్గుణ మాసం పౌర్ణమి మార్చి 13 ఉదయం 10:25 గంటలకు ప్రారంభం

మార్చి 14, మధ్యాహ్నం 12:03 గంటలకు పౌర్ణమి ముగింపు

హెూలికా దహనానికి శుభ సమయం: మార్చి 13 రాత్రి 11.26 నుంచి అర్ధరాత్రి 12.30 వరకు (64 నిమిషాలు)

భద్ర కాలము: మార్చి 13 సాయంత్రం 6:28 గంటల వరకు

**హెూలీ ఎప్పుడు**

మార్చి 14న హెూలీ పండుగ జరుపుకుంటారు. దీనిని ధూలేడి పండుగ అని అంటారు

**హెూలికా దహనం పద్ధతి**

హెూలికా దహనం చేసేటప్పుడు శుభ్రమైన స్థలాన్ని ఎంచుకోండి. పొరపాటున ఏ ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎంపిక చేసిన ప్రదేశంలో చెక్కలను పేర్చాలి. దాని పైన ఆవు పేడతో చేసిన హెూలిక, ప్రహ్లాదుని విగ్రహాలను ఉంచాలి.

**హెూలికా దహనం నాడు పాటించాల్సిన నియమాలు**

హెూలీకా దహనం జరపేటప్పుడు భద్ర కాలం సమయంలో హెూలికా దహనం చేయకూడదు. ఇది ప్రతికూల శక్తిని కలిగిస్తుంది.

హెూలికా దహనం చేసేటప్పుడు మంచి సమయంలోనే చేయాలి. అలా చేయడం వలన సానుకూల శక్తి ప్రవహించి, కుటుంబంలో సంతోషం, ప్రశాంతత ఉంటాయి.

హెూలికా దహనం సమయంలో జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా చిన్నపిల్లలను మంటలకు దూరంగా ఉంచాలి.

**హెూలీ పండుగకు సంబంధించి పురాణ కథ**

అధర్మంపై ధర్మం సాధించిన విజయంగా ఈ పండుగను జరుపుకుంటారు. హెూలీకాను దహనం చేసి హెూలీ పండుగను జరుపుకోవడం వెనుక పురాణ కథ ఉంది. పురాతన కాలంలో రాక్షస రాజు హిరణ్యకశిపుని కుమారుడు ప్రహ్లాదుడు విష్ణు భక్తుడు. హిరణ్యకశిపుడుకి ఇది నచ్చలేదు. అప్పుడు అతను తన కొడుకు ప్రహ్లాదుడిని చంపడానికి ప్రయత్నాలు చేస్తాడు. కానీ ప్రతీసారి దేవుడు అతన్ని రక్షించాడు. ప్రహ్లాదుడు జుట్టుకి కూడా హాని జరగలేదు.

అప్పుడు హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడుని చంపడానికి అతని సోదరి హెూలికను అగ్నిలో కాల్చమని కోరాడు. హెూలికకు బ్రహ్మ దేవుడు నుంచి అగ్ని తనని కాల్చదని వరం పొందింది. అటువంటి పరిస్థితుల్లో హెూలికా తన ఒళ్ళో ప్రహ్లాదుడిని పెట్టుకుని చెక్కలపై కూర్చుంది. కానీ విష్ణువు దయతో హెూలిక కాలిపోయింది. ప్రహ్లాదుడు రక్షించబడ్డాడు. అప్పటినుంచి అధర్మంపై ధర్మం విజయంగా ప్రతి సంవత్సరం హెూలికా దహనం జరుగుతుంది.

# మున్సిపల్ ఈ ఈ పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోండి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిబ్రవరి 19న కరీంనగర్ మున్సిపాల్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న ఈ ఈ రొడ్డ యాదగిరిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎం.ఆర్. పి ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లలో మాదిగ ఉద్యోగులపై కక్ష సాధింపులు జరుగుతున్నవి అనడానికి పిబ్రవరి 19న ప్రభుత్వ విధులలో వున్నా ఈ ఈ రొడ్డ యాదగిరి పై చేయి చేసుకున్న వారిపై ఇప్పటివరకు కూడా ఎలాంటి చట్టపరమైనా చర్యలు తీసుకోలేదు అంటే కేవలం అది కులావివక్ష అనేది మాకు స్పష్టంగా అర్ధమవుతుంది. గతంలో ఒక దళిత మాజీ కార్పొరేటర్ మున్సిపాల్ ఉద్యోగి పై దురషుగా ప్రవర్తించాడని అతన్ని అరస్ట్ చేయాలనీ ఉద్యోగస్తులు అందరూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసారు కానీ యాదగిరి ఒక మాదిగ సామజిక వర్గానికి చెందిన వారు గనుకే మున్సిపల్ ఉద్యోగస్థులు మౌనం గా ఉండటం అంటే అది కులావివక్షగానే కనబడుతుంది అన్నారు. ఇది కరీంనగర్ జిల్లా లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మా దళిత ఉద్యోగ్యాస్తుల పరిస్థితి ఇలాగే వుంది అని మాకు స్పష్టంగా అర్ధమవుతుంది మాదిగ ఉద్యోగస్తులకు అన్యాయం జరిగితే ఒకలాగా ఇతరులకు జరిగితే ఒకలాగా వ్యవహారిస్తున్నారు అనేది మాకు స్పష్టంగా కనబడుతుంది అందుకోసం మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన ధర్నాలు చేస్తామన్నారు మున్సిపాల్ ఇంచార్జి గా వున్నా కలెక్టర్ ప్రత్యేక చోరువా తీసుకోని ఈ ఈ యాదగిరి న్యాయంచేసి వారిపై చట్టపరమైన చెర్యలు తీసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో బెజ్జంకి అనిల్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దండు అంజయ్య మాదిగ చెంచాల నవీన్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి నలిగంటి మల్లేశ్వరి మాదిగ దండు వరలక్ష్మి మాదిగ కొమ్ముల రాజమల్లు మాదిగ సోదిమేళ్ల వాణి మాదిగ ఓదెల శంకర్ మాదిగ బుద్దుల రమేష్ మాస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## శిరీష మర్డర్ కేసులో ఊహించని ట్విస్ట్.. హత్య చేసిందే భర్త సోదరే



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ చాదర్‌ఘాట్ పీఎస్ పరిధిలో శిరీష అనే మహిళ అనుమానాస్పద మృతి కేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. శిరీషను ఆమె భర్త వినయ్ కుమార్, అతని సోదరి, మరో వ్యక్తి హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. బుధవారం (మార్చి 5) నిందితులు సరితా (ఏ1), వినయ్ కుమార్ (ఏ2), నిహల్ కుమార్ (ఏ3)ను మీడియా ముందు ప్రవేశ పెట్టగా.. కేసుకు సంబంధించిన వివరాలను మలక్ పేట్ ఏసీపీ శ్యాం సుందర్ మీడియాకు వెల్లడించారు. గతంలో మృతురాలు శిరీష, నిందితురాలు వినయ్ సోదరి సరితా ఒకే హాస్పిటల్ లో పని చేసేవారు. ఈ క్రమంలో ఉద్యోగం రిజైన్ విషయంలో సరిత, శిరీషకు మధ్య గొడవ జరిగింది. ఆగ్రహానికి గురైన సరిత శిరీషపై దాడి చేసింది. అసభ్యపదజలంతో దూషిస్తూ మెడపై దాడి చేయడంతో శిరీష అపస్మారక స్థితిలోకి వెళ్లింది. స్పృహ కోల్పోయిన శిరీషను దిండుతో ఊపిరాడకుండా చేసి సరితా హత్య చేసింది. శిరీష భర్త వినయ్ తన అక్క సరితాను కాపాడే ప్రయత్నం చేశాడు. ఇందులో భాగంగా వినయ్, నిహాల్ కుమార్ ఘటన స్థలంలో సాక్ష్యాధారాలను తారుమారు చేసే ప్రయత్నం చేశారు. పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. శిరీష హత్యకు ఉపాయోగించిన దిండు, బెడ్ షీట్, ఐరన్ రాడ్లను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రయాణికురాలికి గుండెపోటు... శంషాబాద్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్




**హైదరాబాద్ పెన్ పవర్:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఖతార్ ఎయిర్ వేస్ విమానం అత్యవసర ల్యాండింగ్ అయింది. విమానంలో ఉన్న ఒక మహిళా ప్రయాణికురాలికి గుండెపోటు రావడంతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. ఈ విమానం దోహా నుండి బంగ్లాదేశ్ వెళుతోంది. మహిళా ప్రయాణికురాలిని వెంటనే విమానాశ్రయంలోని ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికీ ఆమె మృతి చెందారు. దోహా నుండి బంగ్లాదేశ్‌లోని ఢాకాకు వెళుతున్న క్యూఆర్-642 విమానం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ కోసం ఎయిర్ కంట్రోలర్ అనుమతిని కోరింది. సంబంధిత శాఖల నుండి అనుమతి వచ్చాక మధ్యాహ్నం 3.25 గంటలకు విమానాన్ని ల్యాండింగ్ చేశారు. గుండెపోటుకు గురైన ప్రయాణికురాలి కోసం విమానాశ్రయ సిబ్బంది విమానాశ్రయంలో అంబులెన్సును సిద్ధంగా ఉంచారు. ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది.

## ఆకట్టుకున్న గర్రెపల్లి ఆధ్యాత్మిక ప్రవచనము



**హైదరాబాద్ పెన్ పవర్:**మంథని పట్టణంలోని శ్రీ శీలేశ్వర – సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 9వ తేది వరకు సంపూర్ణ ఋగ్వేద స్వాహాకార యజ్ఞము నిర్వహిస్తున్నారు. 3వ తేదీ పాల్గున శుద్ధ చతుర్థి నుండి 9వ తేదీ పాల్గొన శుద్ధ దశమి వరకు ఏడు రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుందని శ్రీ ఆమ్నాయవర్ధిని సేవా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. బుధవారం గురు వందనము నిత్య పూజ గాయత్రి జప సహిత ఋగ్వేద పారాయణ స్వాహాకారము అలాగే సాయంత్రం 5 గంటలకు సుహాసినిలచే స్తోత్ర పారాయణము, ప్రదోష పూజ రుద్రక్ర మార్చన, బ్రహ్మశ్రీ వేదమూర్తులు గర్రెపల్లి మహేశ్వర శర్మచే ఆధ్యాత్మిక ప్రవచనము, ప్రసాదన వితరణ అనంతరం మంథని గ్రామ భక్తులచే భజన కార్యక్రమం నిర్వహించినట్లు బ్రహ్మశ్రీ వేదమూర్తులు చింతలపల్లి ఉమా శంకర్ గణాపాఠి వారి బృందము, బ్రహ్మశ్రీ వేదమూర్తులు ఒజ్జల గణేష్ అవధాని, ఆమ్నాయవర్ధిని మిత్రబృందము వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పునీతులు కావాలని వారు కోరారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కొలువుదీరిన మంథనిలో ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ నిర్వాహకులు లోకే మనోహర్, లోకే శరత్ లు తెలిపారు. ఎంతో ప్రతిష్ట కలిగిన ఈ ఆలయాన్ని పునరుద్ధరించే మహాభాగ్యం కలిగినందుకు వారు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన

### పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట: పెన్ పవర్:**ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు.పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్, 2023 అమలు.

సిద్దిపేట పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలు ఎన్సాన్ పల్లి తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, బాయ్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరియు తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కులగణన సర్వే పత్రాలను తగలబెడితే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా?'



**హైదరాబాద్ పెన్ పవర్:**పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడున్నారనే కారణంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ కొద్ది రోజుల క్రితం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై మల్లన్న బుధవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. 'కులగణన సర్వే పత్రాలను తగలబెడితే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా?' అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ తల ఎత్తుకునేలా సర్వే జరగాలని ముఖ్యమంత్రికి సూచించిన విషయాన్ని ఆయన వెల్లడించారు. అందుకే రేవంత్ రెడ్డి తనను సస్పెండ్ చేయాలని చాలాకాలంగా అనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలకు గట్టి మద్ధతు లభించిందని.. భవిష్యత్తులో మరింత బలంగా పోరాడుతామని అన్నారు. తనను సస్పెండ్ చేస్తే బిసిలు ప్రశ్నించరనే భ్రమ నుంచి రేవంత్ బయటకు రావాలని అన్నారు. అంతేకాక.. సమగ్ర కుటుంబ సర్వేను కెసిఆర్ పకడ్బందీగా నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కులగణన సర్వేలో అగ్రవర్ణాలను ఎక్కువగా.. బిసిలను తక్కువ చూపించారని ఆరోపించారు. కులగణన సర్వే చేస్తానని హామీ ఇచ్చారు కాబట్టే తాను కాంగ్రెస్ చేరానని తెలిపారు. కెసిఆర్‌పై తాను పోరాటం చేసినప్పుడు కాంగ్రెస్ నేతలంతా ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి పరోక్షంగా బిజెపికి సహకరిస్తున్నారని అన్న మల్లన్న.. సంవత్సరం లోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎందుకు వస్తుందో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. 2028లో బిసినే తెలంగాణ ముఖ్యమంత్రి అవుతాడని ఆయన అన్నారు.

# మహిళల విద్యార్థులకు భద్రత కల్పిస్తున్న జిల్లా షీ టీమ్:



**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:**జిల్లాలోని విద్యాసంస్థలలో మహిళలు పని చేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు గడిచిన నెల రోజుల వ్యవధిలో మహిళలను వేధిస్తున్న వారిపై మూడు కేసులు, 5 పెట్టి కేసులు నమోదు.

వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 87126 56425 పిర్యాదు చేయండి.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

జిల్లాలో మహిళల విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీ టీం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్,వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి అనే మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తూ మహిళల, విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుంది.

గడిచిన నెల రోజుల వ్యవధిలో జిల్లాలో విద్యార్థిని, మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై 3 కేసులు,5 పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.

విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి లేదా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

జిల్లాలో విద్యాసంస్థల వద్ద షీ టీం ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి బైక్ లపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినులకు ఇబ్బందులు గురి చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మిర్చి క్వింటా 25 వేల చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** మిర్చి క్వింటాకు 25 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మరియు పలనాడు జిల్లా ప్రజల వరప్రసాదాయని అయినటువంటి వరికపుడిశెల ప్రాజెక్టుకు బడ్జెట్లో నిధులు కేటాయించి, నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని పలనాడు జిల్లా రైతు సంఘాల మరియు ప్రజా సంఘాల సమన్వయ సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం అఖిలపక్ష రైతు సంఘాల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ అరుణ్ బాబు కి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై రాధాకృష్ణ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో సుమారు రెండున్నర లక్షల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేస్తున్నారని, రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుండి లక్షలాది రూపాయలు అప్పు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తే, పంట అమ్మ బోయేసరికి గతం కంటే ధర సగానికి సగం పడిపోవడంతో రైతులు లబో,దిబోమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా ప్రభుత్వం జోక్యం చేసుకొని క్వింటాకు 25 వేల రూపాయల చొప్పున మిర్చిని కొనుగోలు చేయటం జరిగితేనే భవిష్యత్తులో రైతు వ్యవసాయం చేయడానికి ముందుకు వస్తాడని అన్నారు. లేకుంటే అప్పుల భారంతో రైతులు మరింత సంక్షోభంలో దిగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పల్నాడు జిల్లా లో 100




గ్రామాలకు తాగునీరు, లక్ష ఎకరాలకు సాగునీరు అందించే వరికపుడి శల ప్రాజెక్టు మూడుసార్లు శంకుస్థాపన జరిగిన, నేటికీ నిధులు కేటాయించక ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా వెనకబడిన ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, ప్రాజెక్టు కు నిధులు కేటాయించి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు రెడ్ భాషా ,రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాంబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఏమాత్రం ఉపయోగపడే విధంగా లేదన్నారు. అన్నదాత సుఖీభవ కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే 20 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పిడిఎం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, కె ఎన్ పి ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్ కృష్ణ మాట్లాడుతూ, ఢిల్లీలో 13 నెలల పాటు సాగిన రైతాంగ ఉద్యమం కేంద్ర ప్రభుత్వం మెడల వంచి వ్యవసాయాన్ని దెబ్బతీసే మూడు చట్టాలను వెనక్కి కొట్టారని, అయినా సరే మళ్లీ దొడ్డి దారిన అదే చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ల పరం చేసేందుకు చేసే ప్రయత్నాలను రైతాంగం ఐక్యంగా తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు, ఉపాధ్యక్షులు పెండ్యాల మహేష్, పిడిఎం నాయకులు నల్లపాటి రామారావు, మస్తాన్వలి, ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు కంబాల కొండలు, పుల్లారెడ్డి, వెంకట్రావు గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కోట నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సవతి తల్లి వేధింపులతో పోలీసులను ఆశ్రయించిన బాలుడు




**హైదరాబాద్ పెన్ పవర్:** పసి బాలుడి వేదనను పోలీసు హృదయం ప్రేమతో ఆదరించి అక్కున చేర్చుకున్న ఘటన వనపర్తి జిల్లాలో వెలుగులోకి వచ్చింది. సవతి తల్లి పెట్టే బాధలను మనసు నుండి బయటికి రానీయకుండా భరిస్తున్న ఒక బాలుడిని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ చేరదీసి అతని భద్రతకు భరోసా కల్పించారు. వివరాలలోకి వెళితే.... పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన గొల్ల నరసింహ వనితల కుమారుడు (9).వనిత అనారోగ్యంతో రెండేళ్ల కిందట మరణించగా పెద్దల బలవం తంపై నరసింహకు సమీప బంధువైన లక్ష్మిని రెండవ పెళ్ళి చేసుకున్నాడు.

పెళ్ళైన కొత్తలో లక్ష్మి బాలున్ని బాగానే చూసుకునేది. కాలం గడిచేకొద్దీ కక్ష సాదింపుకు పాల్పడడం ప్రారంభించింది. చీటికీ మాటికి ఎవరూ లేని సమయంలో శారీరకంగా చిత్ర హింసలకు గుర్తుచేస్తూ నరకం చూపడం మొదలు పెట్టింది. ఏదో ఒక సాకుతో చిన్న విషయానికి చాటు మాటుగా తిట్టడం కొట్టడం అతని సవతి తల్లి శారీరకంగా హింస పెడుతూ అతనికి నిప్పులో కాల్చిన సలాకితో అతని తొడలు కాల్చినది ఆ విషయం ఆ బాలుడు తండ్రికి చెప్పినా ఆమె అరాచకానికి అడ్డుకట్ట వేయలేకపోయాడు. మంగళవారం రోజు బాలుడిని అకారణంగా ఆమె చితకబాధగా ఆ విషయాన్ని ఆ అబ్బాయి తన మేనమామ రామచంద్రయ్యకు ఫోన్ ద్వారా తెలిపాడు. రామచంద్రయ్య బాలుని తీసుకొని జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫీస్ కు చేరుకున్నాడు. ఆ అబ్బాయికి సంబంధించిన వృత్తాంతమంతా రామచంద్రయ్య ఎస్పీ కి వివరించాడు.

దెబ్బలను గుర్తుకు తెచ్చుకుని ఏడుస్తున్న బాలున్ని ఎస్పీ రావుల గిరిధర్ చేరదీసి అల్పాహారాన్ని అందజేసి ఊరడించారు. అనంతరం ఎస్పీ తనతో పాటు నివాసగృహానికి తీసుకెళ్లి భోజనం చేయించి కొద్దిసేపైనా తర్వాత అతని ద్వారా జరిగిన సమాచారమంతా రాబట్టారు. సవతి తల్లి పెడుతున్న బాధలను ,ఆ పసి హృదయం భరించిన తీరును విన్న ఎస్పీ చలించి పోయారు. వెంటనే ఆ అబ్బాయిని జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధికారి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ల ద్వారా బాలుడు ఎదుర్కొన్న మనోవేదనను, చిత్రహింసల వివరాలను సేకరించాలని వారిని కోరారు. వారి నివేదిక ఆధారంగా నిందితురాలిపై పెబ్బేరు పోలీస్టేషన్లో కేసు నమోదు చట్టపరంగా చర్యలు చర్యలు తీసుకున్నారు. బాలుడు భయం విదేవిధంగా చైతన్యం తీసుకువచ్చి జిల్లాలోని ఏదేని పాఠశాలలో చేర్పిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

# పెరవలి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**హైదరాబాద్ పెన్ పవర్:**మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామం నందు వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం రోజున పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి రవి మాట్లాడుతూ భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఏపీఎఫ్ఆర్ఎస్ హోటల్ నందు తమ వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.రైతు వివరాలను నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఆయన తెలియజేశారు. అదేవిధంగా రబీలో పంట నమోదు చేసుకున్న రైతులు తప్పకుండా ఈ కేవైసీను చేయించుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హైదరాబాద్ పెన్ పవర్::** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మొదటి పేపర్ పరీక్ష సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కాలేజ్, న్యూ జనరేషన్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఏ పరీక్ష కేంద్రాల్లో ఎంతమంది విద్యార్థులు గైర్హాజరైనారు, సమయానికి పరీక్ష కేంద్రానికి పరీక్ష క్వశ్చన్ పేపర్లు చేరుకున్నాయా, పరీక్ష కేంద్రాల్లో ఇంకేమైనా వసతులు అవసరమో తెలుసుకొని విద్యార్థులు పరీక్ష ప్రశాంతంగా మరియు సౌకర్యవంతంగా రాసేందుకు గాలి, వెలుతురు సరిగా ఉండేలా చూడాలన్నారు. అలాగే అంద దివ్యాంగులు ప్రత్యేక సహాయకుల ద్వారా పరీక్ష రాసేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లకు సూచించారు. ఎండలు అధికంగా ఉన్నందున ప్రతి పరీక్ష కేంద్రం వద్ద చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి ఉన్నారు.

## మహిళలు రాజకీయ సామాజిక సాధనలో ముందు ఉండాలి.

**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళలు ఆర్థిక రాజకీయ సామాజిక సాధనలో ముందు ఉండాలి అని శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు జి జ్యోతి అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి వనజా రాణి అన్నారు. ఈ మేరకు రొంపి కుంట గ్రామంలో అంగన్వాడి టీచర్ గుమ్మడి శారద ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముందస్తు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యోతి మరియు వనజారాణిలు ముఖ్యఅతిథిగా హాజరై బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఒకటే రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకోవడం జరుగుతుంది. అలాగే ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం గా పిలిచేవారు అని పేర్కొన్నారు. ప్రాంతాల్లో ఈ ఆచరణ మహిళలకు గౌరవం గుర్తింపునిస్తుందని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ సామాజిక హక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుకోవడం జరుగుతుంది. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, రజియా, రాజమణి, సంధ్య, సుల్తానా, సృజన, అనిత, రమ, శారద తదితరులు పాల్గొన్నారు.

## అప్పు చేసి చిప్ప కూడు కాంగ్రెస్ ఏడాది పాలన ఘనత

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ ఆధీనంలో ఉన్న 400 ఎకరాలనిక తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. రూ. 25 వేల కోట్ల ఆదాయం సమకూర్చుకునే ప్రణాళికల్లో భాగంగా వేలం కోసం ప్రకటన కూడా విడుదల చేసింది. కాగా ఈ భూముల అమ్మకంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పు చేసి, పప్పు కూడు నాటి సామెత అని..అప్పు చేసి చిప్ప కూడు నేటి కాంగ్రెస్ ఏడాది పాలన ఘనత అని రాసుకొచ్చారు. అలాగే బీఆర్ఎస్ హయాంలో అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి, రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి రూ.28 వేల కోట్లు రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు, పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంట్.. తో పాటు కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారామ సాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచామని అన్నారు. అలాగే కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలు, ఏర్పాటు చేస్తే.. అప్పులు తప్పని కాంగ్రెస్ నేతలు రాద్ధాంతం చేశారు. కానీ ఇప్పుడు.. కాంగ్రెస్ 15 నెలల పాలనలో రూ.1.65 లక్షల కోట్లు అప్పు చేసి కూడా.. రుణమాఫీ, రైతుబంధు ఎగ్గొట్టారని, రైతులకు రైతు బీమా లేకుండా చేసి, కరెంటు కోతలు విధిస్తున్నారని, గురుకులాలను గాలికి వదిలేసారని, కాళేశ్వరాన్ని ఎండబెట్టి, పాలమూరు రంగారెడ్డిని పడావుపెట్టారని కేటీఆర్ తన ట్వీట్ లో మండిపడ్డారు. గల్లీలో గాలి మాటలు.. ఢిల్లీకి ధనం మూటలు మోసుడు తప్ప 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటిని ప్రశ్నించారు. నాడు అప్పులు తప్పని అబాండాలు వేసిన వారే ఇప్పుడు అందినకాడికి అప్పులు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ తన ట్వీట్ లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో నకిరేకల్ ఎమ్మెల్యే

**హైదరాబాద్ పెన్ పవర్:** సైబర్ నేరగాళ్లు రెచ్చిపోయారు. ఏకంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను టార్గెట్ చేశారు. ఆయన సోసల్ మీడియా ఫ్లాట్‌ఫామ్స్ నుంచి ఫొటోలు సేకరించిన కేటుగాళ్లు.. వాటిని మార్ఫింగ్ చేసి న్యూడ్ కాల్స్ చేసినట్టు వీడియో తయారు చేశారు. ఆ వీడియోను వాట్సాప్ ద్వారా ఎమ్మెల్యే వీరేశంకు పంపి, డబ్బులు డిమాండ్ చేశారు. లేదంటే వీడియోను సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తామంటూ బ్లాక్‌మెయిల్ చేశారు. దాంతో ఆయన పోలీసులను ఆశ్రయించారు.వివరాల్లోకి వెళ్తే.. నకిరేల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంను సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. దీంతో ఆయన కాల్ లిఫ్ట్ చేయడంతో.. అవతలి వ్యక్తి నగ్నంగా కాల్ మాట్లాడారు. ఇంతలో కేటుగాళ్లు స్క్రీన్ రికార్డు చేసి మళ్లీ ఆయనకే పంపారు.. వీడియో విషయంపై బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. ఆయన స్పందించక పోవడంతో ఆ వీడియోను సదరు కాంగ్రెస్ నేతలకు పంపారు.ఈ నేపథ్యంలో సదరు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు వీరేశంకు ఫోన్ చేయడంతో ఖంగుతిన్నారు. దీంతో నేరగాళ్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.ఇదిలా ఉంటే.. సైబర్ క్రైమ్.. ఈ పేరు వింటేనే వణుకుపుడుతోంది. పెరుగిపోతున్న సాంకేతికతను మోసగాళ్లు ఆసరాగా తీసుకుని అందిన కాడకి డబ్బులు దండుకుంటున్నారు. సులభంగా మనీ సంపాదించడంపై ఫోకస్ చేయడమే దీనికి ప్రధాన కారణం అని తెలుస్తుంది. గతంలో చోరీలు అంటే ఇంటి కిటికీలు, తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న డబ్బును దొంగిలించేవారు. కానీ ఇప్పుడు కంప్యూటర్ల ముందు కూర్చొని కూడా కన్నాల వేయవచ్చని నిరూపిస్తున్నారు.సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పంథా ఎంచుకుంటున్నారు. కొంగొత్త మార్గాల్లో అమాయకులను మోసం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికే ఎన్నో రకాల మోసాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. సైబర్ నేరగాళ్ల అమాయకులనే కాదు ప్రజా ప్రతినిధులను కూడా టార్గెట్ చేస్తున్నారు. తాజాగా ఓ ఎమ్మెల్యేపై అశ్లీల వీడియో కాల్స్‌తో సైబర్ నేరగాళ్లు ఎటాక్ చేశారు.నల్లగొండ జిల్లా నక్రేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సెల్‌ఫోన్‌లోకి చొరబడి సైబర్ ఎటాక్ చేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సోషల్ మీడియా అకౌంట్‌లో నుండి ఫోటోలను సేకరించిన సైబర్ క్రిమినల్స్.. స్క్రీన్ రికార్డు పర్సనల్ నెంబర్ వాట్సాప్ కి పంపి ఎమ్మెల్యేను బెదిరించారు. చివరికి తనపై జరుగుతున్న సైబర్ ఎటాక్‌పై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.నక్రేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన అనుచరులతో మాట్లాడుతున్న సమయంలోనే సైబర్ నేరగాళ్ల నుంచి వీడియో కాల్ వచ్చింది. ఒక్కసారిగా నగ్నంగా ఉన్న వ్యక్తి వీడియో కాల్‌లోకి రావడంతో కాల్ కట్ చేశారు వీరేశం. వీడియో కాల్ సైబర్ మోసగాళ్లు చేస్తున్నారని వెంటనే పసిగట్టిన వీరేశం.. వెంటనే కాల్ కట్ చేశారు. అంతటితో వదలని కేటుగాళ్లు వాట్సాప్ చాటింగ్ ద్వారా మెసేజ్‌లు పంపి ఎమ్మెల్యేను బెదిరించారు సైబర్ నేరగాళ్లు. వీడియోలు ఫోటోలు సోషల్ మీడియాలో అప్లోడ్ చేయాలా లేదంటే డబ్బులు పంపిస్తావా అంటూ బ్లాక్ మెయిల్ చేశారు. అప్రమత్తమైన ఎమ్మెల్యే వీరేశం పోలీసులను ఆశ్రయించాడు. పోలీసుల సలహాతో సైబర్ నేరగాళ్ల నెంబర్ ను ఎమ్మెల్యే వీరేశం బ్లాక్ చేశారు.గత ఏడాది అక్టోబర్ లో సైబర్ నేరగాళు ఎమ్మెల్యే వీరేశం పేరుతో డబ్బులు కావాలంటూ ఆయన సన్నిహితులకు వాట్సాప్ మెసేజ్‌లు చేశారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజలను కోరారు. సైబర్ నేరాలు పట్ల అవగాహన కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సెల్ ఫోన్ రింగ్ టోన్ ను పెట్టారని ఆయన చెప్పారు. సైబర్ నేరగాళ్ల వలలో ప్రజలు పడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫైబర్ నేరగాళ్ల విషయంలో ఆన్‌లైన్ గేమింగ్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేముల వీరేశం సూచించారు. అయితే కన్నం మీ ఇంటికి కాదు.. మీకు, మీ బ్యాంకు ఖాతాకు.గతంలో ఈ మోసాలా భారినపడిన వారిలో యువకులు, మహిళలు ఉంటే.. ఇప్పుడు రాజకీయ నాయకులు, వృద్ధులు కూడా ఈ కోవకే వచ్చేశారు. అసలు సైబర్ మోసం లేని రోజు లేదు అన్నట్లు కాలం మారిపోయింది. మరి ఇందుకు గల కారణాలు ఏంటి..? మోసపోకుండా ఉండాలంటే ప్రజలు ఏవిధంగా అవగాహన చెందాలి. కాస్త కంప్యూటర్ పరిజ్ఞానం ఉండటమే అర్హత. నాలుగు ముక్కలు మాట్లాడి బురిడీ కొట్టించగలిగితే అదే ఆయుధం. ఇదీ సైబర్ నేరస్థులు అనుసరిస్తున్న పంథా.. మొన్నటి వరకు వివధ దేశాలు నగరాలకే పరిమితమైన కేటుగాళ్లు ఇప్పుడు చిన్న చిన్న పట్టణాలు, పల్లెలు, తండాలకు కూడా విస్తరించారు. ఏమరుపాటుగా ఉన్నారో సర్వ నాశనమే. ఏదైనా గుర్తు తెలియని నెంబర్‌తో మెసేజ్ కానీ, ఫోన్ కానీ వస్తే లిఫ్ట్ చేయకండి.. చేశారో.. డేంజర్‌లో పడ్డట్టే.. మీ మొబైల్‌లో డేటా మొత్తం వాళ్ల చేతికి వెళ్లిపోతుంది. ఇక న్యూడ్ వీడియోలు, మెసేజ్‌లతో డబ్బులు కోసం బెదిరించే ఛాన్స్ ఉంది. ఇలాంటివి ఏమైనా వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

# ఫోన్ ట్యాపింగ్ కేసు న్యూట్విస్ట్

**హైదరాబాద్, మార్చి 5 పెన్ పవర్:** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కీలక నిందితులను పట్టుకునేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. సీబీఐ ద్వారా ఇంటర్ పోల్‌కు రెడ్ కార్నర్ నోటీసు పత్రాలు చేరుకున్నాయి. నిందితుల్లో ప్రభాకర్‌రావు కెనడాకు పరారయ్యారు. మరొక నిందితుడు శ్రవణ్‌రావు బెల్జియంలో ఉన్నట్లు తెలుస్తోంది. రేపో మాపో వీరిని అరెస్ట్ చేసి హైదరాబాద్ కు తీసుకురావడం ఖాయంగా కనిపిస్తోంది.

తెలంగాణలో రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది ఫోన్ ట్యాపింగ్ కేసు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేసు నమోదు చేశారు పోలీసులు. ఇందులో కీలక నిందితులుగా భావిస్తున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్ రావు జాడ తెలియరాలేదు. వీరిని పోలీసులు విచారిస్తే ఈ కేసుకు ముగింపు దశకు రానుంది. కాకపోతే వీరిద్దరు విదేశాల్లో చక్కర్లు కొడుతున్నారు. తాజాగా వీరిద్దరి గుట్టు రట్టయినట్టు తెలుస్తోంది.ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హైదరాబాద్ పోలీసులు ఇచ్చిన ఆధారాలను సీబీఐ అధికారులు పరిశీలించారు. దీంతో దర్యాప్తులో తమ వంతు సాయం అందించారు. ఈ నేపథ్యంలో ఇద్దరు నిందితులపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని సీబీఐ నిర్ణయించింది. ఈ విషయాన్ని ఇంటర్ పోల్ కు తెలిపింది. దీంతో సీబీఐ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు పత్రాలు ఇంటర్ పోల్‌కు వెళ్లాయి.ఈ కేసు గురించి తెలంగాణలో జరుగుతున్న పరిణామాలను నిందితులు తమ వేగుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు. ఇద్దరి నిందితుల చుట్టూ ఉచ్చు బిగిస్తుందని తెలుసుకున్న వీరు, అమెరికా నుంచి మకాం మార్చినట్టు వార్తలు వస్తున్నాయి. అమెరికా నుంచి ప్రభాకర్‌రావు కెనడాకు వెళ్లినట్టు తెలుస్తోంది. మరొక నిందితుడు అమెరికా నుంచి శ్రవణ్‌రావు బెల్జియం వెళ్లినట్టు పోలీసుల వర్గాల సమాచారం.సీబీఐ పంపిన రెడ్ కార్నర్ నోటీసులను ఇంటర్ పోల్ అధికారులు పరిశీలించారు. ఎందుకంటే ఇంటర్‌పోల్ ఏజెన్సీ ప్రతినిధులు 196 దేశాల ఇమ్మిగ్రేషన్ అధికారులను అలర్ట్ చేశారు. సీబీఐ అందించిన వివరాలను ఇంటర్ పోల్ అధికారులు వాటిని ఆయా ఆదేశాలను పంపినట్టు సమాచారం.నిందితులు ఏ దేశం పౌరసత్వం ఉన్నప్పటికీ, వారిని అరెస్టు చేసి విచారించే అధికారం ఇంటర్‌పోల్‌కు ఉందని ఓ పోలీసు అధికారి చెబుతున్నారు. ఇంటర్ పోల్ నుంచి రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయితే వీరిద్దర్నీ ఇండియాకు రప్పించే ప్రయత్నాల్లో హైదరాబాద్ పోలీసులు నిమగ్నమయ్యారు.తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు తర్వాత అమెరికాకు వెళ్లిపోయారు ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావులు. హైదరాబాద్

పోలీసులు పలుమార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ.. ఏదో ఒక కుంటి సాకు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేశారు.. చేస్తున్నారు కూడా. అనారోగ్యం వల్ల అమెరికాలో ఉంటున్నానని మొన్నటివరకు సాకులు చెప్పారు ప్రభాకర్‌రావు. ఇక శ్రవణ్‌రావు అయితే అమెరికా నుంచి దుబాయ్‌కి చక్కర్లు కొడుతున్నట్లు ఆ మధ్య కొందరు రాజకీయ నేతలు ఓపెన్‌గా చెప్పుకొచ్చారు. వీరు చిక్కితే ట్యాపింగ్ కేసు లోగుట్టు బయటపడడం ఖాయమన్నమాట.